పెద్దకొత్తపల్లిలో సర్పంచ్‌లను సన్మానిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

సర్పంచుల సేవలు మరువలేనివి

- ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

పెద్దకొత్తపల్లి, జనవరి 31: గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల సేవలు మరువలేనివ ని ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్‌లో సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రితోపాటు ఎంపీపీ ప్రతాప్ గౌడ్, జెడ్పీటీసీ గౌరమ్మ, సర్పంచులకు శాలువాలు కప్పి మెమంటోలను అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, విష్ణు, నర్సింహ, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నూతన భవనాల ప్రారంభం :

కొల్లాపూర్ రూరల్, జనవరి 31: కొల్లాపూర్ మండలంలోని కుడికిళ్లలో రైతువేదిక, ఎస్సీ కమ్యూనిటీహాల్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం ఉదయం ప్రారంభించారు. ఇంకా గ్రామంలో ఏమైనా అభివృద్ధి కార్యక్రమాలు ఉంటే ప్రభుత్వం తరపున అన్నివిధాలుగా సహకరిస్తానని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ భోజ్యానాయక్, జెడ్పీటీసీ జూపల్లి భాగ్యమ్మ, మండల వ్యవసాయ అధికారి సీ. నాగరాజు, సింగిల్ విండో చైర్మన్ కృష్ణయ్య, సర్పంచ్ జ్యోతిరాము, సింగిల్ విండో డైరెక్టర్ జూపల్లి రఘుపతిరావు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

పెద్దకొత్తపల్లి, జనవరి 31: మండల పరిధిలోని నాయినోనిపల్లి మైసమ్మ చైర్మన్‌గా బుడుగు శ్రీనివాసులు దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ బుధవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మైసమ్మ దేవతను దర్శించుకొని మొక్కులు చెల్లించారు. అనంతరం మైసమ్మ చైర్మన్‌గా ప్రమాణం చేసిన శ్రీనివాసులును మంత్రి అభినందించి సన్మానించారు. అదేవిధంగా ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, జెడ్పీటీసీ గౌరమ్మ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు ఉన్నారు.

గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం

- గాజరలో వైకుంఠధామాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

గాజరలో వైకుంఠధామాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

కల్వకుర్తి, జనవరి 31 : గ్రామాలను మరింత అభివృద్ధిలోకి తీసుకురావడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. వంగూరు మండలంలోని గాజరలో శ్మశానవాటికను బుధవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వీలైనంత త్వరగా అమలు చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. నిరుద్యోగుల కోసం ప్రభుత్వం త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మమ్మ, ఎంపీటీసీ లక్ష్మమ్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పండిత్‌రావుతో పాటు పాండురంగారెడ్డి, మల్లయ్య, నిరంజన్ పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

- జెడ్పీచైర్మన్ శాంతకుమారి

పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ శాంతకుమారి

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి 31: విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవుకోవాలని జెడ్పీచైర్మన్ శాంతకుమారి అన్నారు. బుధవారం మండలంలోని బొందలపల్లిలో అరబిందో ఫార్మా కంపెనీ సహకారంతో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని శ్రీపురంలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీశైలం, ఎంపీపీ నర్సింహారెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

- జిల్లా రవాణాశాఖాధికారి ఎర్రిస్వామి

నాగర్‌కర్నూల్, జనవరి 31: వాహనదారులు, డ్రైవర్లు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని జిల్లా రవాణాశాఖాధికారి ఎర్రిస్వామి సూచించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా బుధవారం డీటీవో కార్యాలయంలో పలువురు వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యంతాగి వాహనాలు నడపరాదని, అత్యవసరమైనా అతివేగంగా వాహనాలు పడపరాదని సూచించారు. ఫిబ్రవరి 14వ తేదీ వరకు రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మోటరు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు నవీన్, అనుప్‌రెడ్డి పాల్గొన్నారు.



రోడ్డు భద్రతా ప్రమాణాలను వివరిస్తున్న డీటీవో ఎర్రిస్వామి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.

NT-319428-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

విద్యార్థులకు ఉన్నత లక్ష్యం ఉండాలి

- కలెక్టరేట్ సందర్శనకు వచ్చిన గురుకుల విద్యార్థులతో కలెక్టర్

నాగర్‌కర్నూల్, జనవరి 31: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని చదువులో రాణించాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ సూచించారు. బుధవారం తెలకపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పదో తరగతి, ఇంటర్మీడియెట్ విద్యార్థినులు నాగర్‌కర్నూల్‌లోని సమీకృత కలెక్టరేట్ సందర్శనకు వచ్చిన సందర్భంగా కలెక్టర్‌ను కలిశారు. రానున్న ఇంటర్, పదో తరగతి పరీక్షల్లో సత్తా చాటాలని సూచించారు. భవిష్యత్‌లో ఉన్నత లక్ష్యాన్ని చేరుకునేలా ప్రతి అంశాన్ని లోతుగా విశ్లేషిస్తూ నూతన పరిశోధనలు చేయాలన్నారు. రోజురోజుకూ టెక్నాలజీపరంగా ఎన్నో మార్పులు వస్తున్నాయని, వాటిని ఆకలింపుచేసుకొని ముందుకు పోవాలని విద్యార్థినులకు సూచించారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందజేసే మెనూ ఇతర వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్‌లోని అన్ని శాఖల విభాగాలను సందర్శించేందుకు అనుమతిస్తూ ఆయా విభాగాలు, పనితీరును వివరించాలని ఓ అధికారిని ఆదేశించారు. కొత్తగా గురుకుల పాఠశాల నిర్వహణ కమిటీకి ఎన్నికైన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. విద్యార్థినుల వెంట పాఠశాల ప్రిన్సిపాల్ సాయిలత ఉన్నారు.

కలెక్టరేట్‌లో విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలి

మాట్లాడుతున్న పరిశోధనా సంచాలకులు రఘురాంరెడ్డి

- పరిశోధనా సంచాలకుడు రఘురాంరెడ్డి

నాగర్‌కర్నూల్, జనవరి 31: రైతులు వేరుశనగ పంట సాగు చేసేటప్పుడు నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలని పరిశోధనా సంచాలకుడు రఘురాంరెడ్డి అన్నారు. బుధవారం బిజినేపల్లి మండలంలోని పాలెం ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో రైతులు, శాస్త్రవేత్తలు, ఎగుమతిదారులకు పీజేటీఎస్ఏయూ అంతర్జాతీయ ఎగుమతిదారుల సంస్థ ముంబై ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ పంటను సాగు చేసే రైతులు విత్తనశుద్ధి చేసుకోవడం, యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొందవచ్చన్నారు. రైతు సోదరులు క్షేత్రస్థాయిలో విత్తనోత్పత్తి చేసుకోవాలని సూచించారు. చీడపీడలను సమయానుకూలంగా గమనించి అరికట్టాలని, తద్వారా మంచి ఆదాయం పొందవచ్చన్నారు. వేరుశనగ పంటను ఎగుమతి చేయాలంటే రైతులు ఎలాంటి సూచనలు, సలహాలు పాటించాలనే విషయాలను వివరించారు. కార్యక్రమంలో ఏడీఆర్ మల్లారెడ్డి, సుధారాణి, రుతుపర్న, వాణిశ్రీ, కిశోర్ పాల్గొన్నారు.

సర్పంచులకు వీడ్కోలు

నాగర్‌కర్నూల్, జనవరి 31: బిజినేపల్లిలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సర్పంచులు ఐదేండ్ల పాటు గ్రామాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఇకముందు కూడా గ్రామాల్లో అభివృద్ధికోసం అధికారులకు సహకరించాలని కోరారు. అనంతరం ఆయా గ్రామాల సర్పంచులకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, విజయ్, రాములునాయక్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు ఉన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, జనవరి 31: మండలంలోని సర్పంచులను బుధవారం స్థానిక ఎంపీపీ, జెడ్పీటీసీ, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది శాలువాకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మండలంలోని 16గ్రామాల సర్పంచులను ఎంపీపీ భోజ్యానాయక్, జెడ్పీటీసీ భాగ్యమ్మ, ఎంపీడీవో చెన్నమ్మ, ఎంపీవో మనోహర్, వెలుగు ఏపీఎం తిరుతయ్యయాదవ్, ఈజీఎస్ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు సన్మానించారు. సర్పంచులు కొమ్మరాజుయాదవ్, జ్యోతీరామ్, దశరథ్‌నాయక్, కృష్ణయ్య, కల్మూరినాగరాజు, సుజాత, నాగరాజుయాదవ్, నిరంజన్ పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో..

నాగర్‌కర్నూల్, జనవరి 31 : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో బుధవారం సర్పంచ్ సువర్ణతో పాటు వార్డు సభ్యులను కార్యాలయ సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం లో ఎంపీడీవో రామయ్య, పంచాయతీ కార్యదర్శి సాదిక్, ఏపీవో మోహన్, రమణ, మౌలాలి, మహేశ్ ఉన్నారు.

లింగాలలో..

లింగాల, జనవరి 31: స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం సర్పంచు కోనేటి తిరుపతయ్యతో పాటు 14 మంది వార్డు సభ్యుల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మాజీ జెడ్పీటీసీ మాకం తిరుపతయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కేటీ తిరుపతయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు సత్కరించారు. కోమటికుంటలో సర్పంచ్ బచ్చన్న, కార్యక్రమం లో సింగిల్‌విండో వైస్‌చైర్మన్ వెంకటగిరి, మల్లేశ్ పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో సర్పంచ్ సువర్ణ దంపతులను శాలువాతో సన్మానిస్తున్న ఎంపీడీవో రామయ్య

గద్దర్ సేవలు మరువలేనివి

కల్వకుర్తి, జనవరి 31 : తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో గద్దర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు రాములు, జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య, దుందుభీ కళాబృందం అధ్యక్షుడు విజయ్‌గౌడ్, బొజ్జన్న, వెంకటయ్య, శేఖర్ పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, జనవరి 31: మండల కేంద్రంలో బుధవారం ప్రజాయుద్ధనౌక గద్దర్ నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ వారు చేసిన పోరాటాలను, విప్లవ గీతాలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, సర్పంచ్ సరిత, నాయకులు నర్సింహారెడ్డి, అనంతారెడ్డి, రఘుపతిరెడ్డి, నరేందర్‌రెడ్డి, నర్సింహులు, లక్ష్మయ్య, రాంచంద్రయ్య, నిరంజన్, శ్రీను, భాస్కర్ పాల్గొన్నారు.

అచ్చంపేటలో.

అచ్చంపేట రూరల్, జనవరి 31: గద్దర్ జయంతి బుధవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద అంబేద్కర్ యువజన , గద్దర్ అభిమాన , యురేనియం వ్యతిరేక పోరాట సమితి, మాల మహానాడు, బీసీ , ప్రజాఫంట్ తదితర సంఘాల నేతలు పాల్గొని గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీశైలం, నాసరయ్య, రామనాథం, కాశన్న, బాబు, మాణిక్ బాబు, పాండు, మహబూబ్‌ఆలీ, జైపాల్, అర్జున్, బాలస్వామి పాల్గొన్నారు.

కల్వకుర్తిలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న జానపద కళాకారులు

అర్థమయ్యే రీతిలో విద్యాబోధించాలి

కోడేరు, జనవరి 31: విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని మండల నోడల్ అధికారి నిర్మల అన్నారు. ఎమ్మార్సీ కార్యాలయంలో వివిధ గ్రామాల పాఠశాలలకు చెందిన హెచ్ఎంలతో సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణయ్య, పాల్గొన్నారు.

కారుణ్య నియామకాలు చేపట్టాలని మంత్రికి వినతి

పెంట్లవెల్లి, జనవరి 31: 50నుంచి 61 సంవత్సరాల సర్వీస్ ఉన్న వీఆర్ఏల ఉద్యోగాలను వారి వారసులకు కారుణ్య నియామకం చేయాలని కోరుతూ బుధవారం మండలంలోని వీఆర్ఏలు కొల్లాపూర్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు. వినతి చేసిన వారిలో వెంకటయ్య, బాలరాజు, గోపాలు, ఈశ్వరయ్య, బాలస్వామి, చక్రి ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

లింగాల, జనవరి 31: మండలంలో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ అప్పల్‌నాయుడు బుధవారం తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేయనున్నామని, ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ ఉండదని, ప్రజలు గమనించి సహకరించగలరని ఏఈ కోరారు.

పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జబర్దస్త్ కమెడియన్

ప్రతిభ కనబరిచిన టీమ్‌లకు బహుమతులు అందజేస్తున్న కమెడియన్ రాంప్రసాద్

నాగర్‌కర్నూల్, జనవరి 31: నాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్ స్పోర్ట్స్‌మీట్-2024 ముగింపు వేడుకల్లో బుధవారం జబర్దస్త్ కమెడియన్ రాంప్రసాద్ పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన టీమ్‌లకు రాంప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆహ్వానం మేరకు వచ్చారని సమాచారం.

నర్సరీ పనుల పరిశీలన

అచ్చంపేటరూరల్, జనవరి 31: మండలంలోని ఐనోల్, సిద్దాపూర్, చేదురుబావితండా, రంగాపూర్, దర్గాతండా పంచాయతీల్లో నర్సరీలను బుధవారం డీఆర్‌డీవో నర్సింగరావు పరిశీలించారు.కార్యక్రమంలో ఏపీవో పర్వతాలు, ఈసీ భాస్కర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి కథనానికి స్పందన

బోరు మోటర్‌కు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

లింగాల, జనవరి 31: మండలంలోని పద్మన్నపల్లి చెంచుకాలనీలో వారం క్రితం బోరు మోటరు కాలిపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమీపంలోని వ్యవసాయ పొలాల నుంచి తాగునీరు తెచ్చుకుంటున్నా, అధికారులు పట్టించుకోవడం లేదని 'నమస్తే తెలంగాణ పత్రిక'లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఎంపీడీవో గీతాంజలి వెంటనే స్పందించి పంచాయతీ కార్యదర్శిని అప్రమత్తం చేయడంతో బుధవారం కాలిపోయిన బోరుమోటర్‌ను బాగు చేయించారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

- మండల సమావేశంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఉప్పునుంతల, జనవరి 31: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని అప్పుడే గ్రామాల్లో ఆశించిన అభివృద్ధి జరుగుతుందని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక రైతువేదికలో ఎంపీపీ అరుణ అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. వంశీకృష్ణ మాట్లాడుతూ విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం, విద్యుత్ తదితర సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి కోసం పనిచేద్దామన్నారు. పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం కృషి చేస్తానన్నారు. మండల సమావేశానికి హాజరుకాని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మండలంలో సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి పనులకు శం కుస్థాపన చేశారు. ఉప్పరిపల్లిలో పంచాయతీ భవనం, ఆరోగ్య ఉపకేంద్రం, ప్రాథమిక పాఠశాల అదనపు గదులను, సదగోడు పంచాయతీ భవనం,హెల్త్ సెంటర్, ఉప్పునుంతలలో సింగి ల్‌విండో నూతన భవనం, సీసీ రోడ్లు, హెల్త్ సెంటర్ పనులను ప్రారంభించారు.

వివాహిత అదృశ్యం

కల్వకుర్తి రూరల్, జనవరి 31 : మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన శిరీష కొద్దిరోజుల కిందట అదృశ్యమైనట్లు ఎస్సై రమేశ్ బుధవారం తెలిపారు. పెద్దాపూర్‌కు చెందిన శిరీష సంక్రాంతి పండుగకు తాడూర్ మండలం బలాన్‌పల్లికి వెళ్లి 21న పెద్దాపూర్‌కు వెళ్లేందుకు కల్వకుర్తి బస్టాండ్ చేరుకున్నది. ఇంటికి వెళ్లకపోవడంతో ఆమె కుటుంబ సభ్యులు బంధువుల ఇండ్లకు వెళ్లకపోవడంతో ఆమె తండ్రి బసవయ్య పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు.

ప్రమాదవశాత్తు మత్స్యకారుడు మృతి

నాగర్‌కర్నూల్, జనవరి 31: నాగర్‌కర్నూల్ మండలం పుల్జాల గ్రామంలోని కుంటలో అదే గ్రామానికి చెందిన మత్స్యకారుడు మామిళ్ల అడివయ్య(39) చేపలవేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మంగళవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. చేపల కోసం వల వేయగా అది కాళ్లకు చుట్టుకొని నీటిలో మునిగాడని పేర్కొన్నారు. సమాచారం అందడంతో మృతదేహాన్ని బుధవారం అగ్నిమాపక సిబ్బంది వెలికితీసి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

కొల్లాపూర్,జనవరి 31: మండలంలోని ఎన్మన్‌బెట్లతండాలో బుధవారం జిల్లా డీటీఎఫ్, స్థానిక ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. నిల్వచేసిన 500 లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేశారు. 30 లీటర్ల సారా, 20 కిలోల నల్లబెల్లాన్ని స్వాధీనం చేసుకొని, ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు తెలిపారు.

'రైతుబంధు' విడుదల చేయాలి

కొల్లాపూర్ రూరల్, జనవరి 31: రబీకి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తామని చెప్పిన రైతుబంధు సహాయం ఇంకా రైతులకు అందలేదని, వెంటనే నిధులు విడుదల చేయాలని రైతుసంఘం నాయకుడు బాలపీరు బుధవారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఇప్పటికే పెట్టుబడి సహాయం లేక పొలాలను బీళ్లుగా మార్చుకుంటున్నారని విమర్శించారు. రైతు సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

హైదరాబాద్‌కు తరలిన స్టాఫ్‌నర్సులు

నాగర్‌కర్నూల్, జనవరి 31 : జిల్లా నుంచి కొత్తగా స్టాఫ్‌నర్సులుగా ఎంపికైన అభ్యర్థులు బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోనున్నారు. ఇందుకోసం ఐదు ప్రత్యేక బస్సుల్లో బయలుదేరారు. బుధవారం కలెక్టరేట్ ప్రాంగణం నుంచి డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్, ఆర్టీసీ ఆర్ఎంవో బాలసరస్వతి పంపారు. మొత్తం 242 మంది పరీక్షల్లో ఎంపికవగా, 240 మంది బయలుదేరారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జీపీడీపీని సిద్ధం చేయాలి

కల్వకుర్తి రూరల్, జనవరి 31 : ప్రతిగ్రామ పంచాయతీకి సంబంధించి పంచాయతీ కార్యదర్శులు జీపీడీపీ(గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్)ను సిద్ధం చేయాలని ఎంపీడీవో ఆంజనేయులు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఈజీఎస్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో కలి సి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపైన సమీక్షించారు. కార్యక్రమంలో ఎంపీవో దేవేందర్, ఏపీవో చంద్ర సిద్ధార్థ ఉన్నారు.

బాధ్యతలు చేపట్టిన సీఐ

కొల్లాపూర్, జనవరి 31 : కొల్లాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా మహేశ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన సూర్యపేట నుంచి కొల్లాపూర్‌కు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ యాలాద్రి మల్టీజోన్-2కు బదిలీ అయ్యారు.

వెల్దండ ఎస్సైగా రవి

వెల్దండ, జనవరి 31 : నూతన ఎస్సైగా మోతాల రవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎస్సైగా పనిచేసిన శ్రీనివాస్ అడ్డాకుల మండలానికి వెళ్లగా చారకొండ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న మోతాలరవి వెల్దండకు వచ్చారు. ఎస్సై శ్రీనివాస్‌ను స్థానిక సీఐ సోమనర్సయ్య అభినందించారు.

వంగూరు ఎస్సై బదిలీ

కల్వకుర్తి, జనవరి 31 : వంగూరు ఎస్సైగా పని చేస్తున్న కురుమూర్తి కోడేరు మండలానికి బదిలీ అయ్యారు. నాగర్‌కర్నూల్ టౌన్ ఎస్సైగా పని చేస్తున్న మహేందర్‌ను వంగూరుకు బదిలీ చేశారు. కానీ ఆయన ఇంతవరకు విధుల్లో చేరలేదు. మహేందర్ ఎస్సైగా విధుల్లో చేరిన అనంతరం ఎస్సై కురుమూర్తి కోడేరుకు వెళ్లనున్నట్లు సమాచారం.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, జనవరి 31: పెంట్లవెల్లి ఎస్సైగా రామన్‌గౌడ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా పని చేస్తున్న బండారి సురేశ్ వనపర్తి ఎస్పీ ఆఫీస్‌కు బదిలీ అయ్యారు.

ఎమ్మెల్యేకు వినతి..

కల్వకుర్తి రూరల్, జనవరి 31 : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సగర సంఘం నాయకులు ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లూర వినీ కలిశారు. ఈ సందర్భంగా సంఘం సమస్యలపై వినతిపత్రం అందించి పరిష్కరించాలని కోరారు.

ఆర్థిక సాయం అందజేత

తాడూరు, జనవరి 31 :మండల పరిధిలోని అల్లాపూర్‌కు చెందిన అంగన్వాడీ ఆయాగా పని చేస్తున్న అలివేల అనారోగ్యంతో మూడురోజుల క్రితం మృతి చెందింది. వారి కుటుంబాన్ని విండో మాజీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి బుధవారం పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.

తాడూరులో..

తాడూరు, జనవరి 31 : మండలంలోని తుమ్మలసూర్‌కు చెందిన ఎంబీబీఎస్ విద్యార్థిని అనితకు చదువుకోసం క్లాస్‌మెట్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రూ.15వేల, రిటైర్డ్‌పీఈటీ రాంచంద్రారెడ్డి రూ.10 వేలు, మీన రూ.5వేలు అందజేశారు.